


**మల్లన్నా ఏంటీ**
**చిల్లర రాజకీయాలు?**


# జర్నలిస్ట్ వార్త

TELTEL/2023/87607

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 333 గురువారం 9 జనవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# అభివృద్ధి లక్ష్యాలకు అండగా ఉంటా

- భుజంభుజం కలిపి అభివృద్ధి కోసం నడుస్తా
- ప్రజల ఆశలు,ఆశయాల సాధనకు మద్దతు ఇస్తా
- రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు
- శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
- విశాఖపట్టణం బహిరంగ సభలో ప్రధాని మోడీ వెల్లడి

విశాఖపట్నంజనవరి 8,(జర్నలిస్ట్ వార్త): ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుకున్న లక్ష్యాలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తామని మోదీ హామీ ఇచ్చారు.ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా విశాఖ ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. మీ ఆశీర్వాదంతో 60 ఏళ్ల తర్వాత తొలిసారి మేం మూడోసారి అధికారంలోకి వచ్చాం. రాష్ట్రానికి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నాం. 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రాష్ట్రంతో భుజం భుజం కలిపి నడుస్తాం. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని మోడీ అన్నారు

మిగతా 2లో







## తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రాల వద్ద తోపులాట.. ఆరుగురు మృతి

2లో.

## గ్రూప్-3 ప్రిలిమనరీ కీ విడుదల

12 వరకు అభ్యంతరాల స్వీకరణ
మే 1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు
టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం వెల్లడి



2లో.

## కేసులు అసలు సమస్యే కాదు

ఫార్ములా కేసులో పైసా అవినీతి లేదు
న్యాయం కోసం సుప్రీంలో నేను కొట్లాడుతా
రైతు, ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు కొట్లాడాలి
బిఆర్ఎస్ డైరీ ఆవిష్కరణలో కెటిఆర్ పిలుపు



2లో.

# లాయర్‌తో విచారణ కుదరదు

**కెటిఆర్‌కు హైకోర్టులో మరోమారు చుక్కెదురు కనుచూపు మేరలో లాయర్ ఉండేలా అనుమతి**
**ఎసిబి విచారణకు సహకరించాలని సూచన**



హైదరాబాద్,జనవరి 8,(జర్నలిస్ట్ వార్త):
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురయ్యింది. ఎసిబి విచారణలో లాయర్‌ను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అయితే లాయర్ కనుచూపు మేరలో ఉండేలా మాత్రం హైకోర్టు అనుమతించింది. కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం మధ్యాహ్నం 4 గంటలకు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసు విచారణలో తనతోపాటు న్యాయవాది ఉండాలంటూ కేటీఆర్ కోరడాన్ని కోర్టు ఆక్షేపించింది. కేటీఆర్‌తోపాటు లాయర్ ఉండేందుకు హైకోర్టు నిరాకరించింది. విచారణ సమయంలో లాయర్‌తో కలిసి కూర్చునే అవకాశం లేదని తేల్చి చెప్పింది. సీసీ టీవీ పర్యవేక్షణ లేదా కేటీఆర్ కనిపించేంత దూరంలో న్యాయవాది ఉండేందుకు అనుమతి ఇచ్చింది. ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నప్పుడు న్యాయవాది రాంచందర్‌రావు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేందుకు హైకోర్టు అంగీకరించింది. నేరుగా కేటీఆర్ పక్కన విచారణలో పాల్గొనేందుకు నిరాకరించింది. రేపు ఏసీబీ అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణపై అభ్యంతరాలు ఉంటే మళ్లీ కోర్టుకు రావొచ్చని తెలిపింది. విచారణ సందర్భంగా న్యాయమూర్తికి కేటీఆర్ వెంట వెళ్లే లాయర్ పేరును న్యాయవాది ప్రభాకర్ రావు తెలిపారు. కేటీఆర్ వెంట మాజీ అడ్వకేట్ జనరల్ జే రామచంద్రరావు వెళ్తారని న్యాయమూర్తికి తెలిపారు. కేటీఆర్‌కు కనిపించే దూరంలో న్యాయవాది ఉంటారని జడ్జి చెప్పారు. కేటీఆర్‌ను ఒక గదిలో, లాయర్‌ను ఒక గదిలో కూర్చోబెట్టి.. విచారణ కనిపించేలా చర్యలు తీసుకోవాలని కోర్టు ఏఏజీకి సూచించింది. లైబ్రరీ విండో నుంచి కేటీఆర్ విచారణను చూడొచ్చని ఏఏజీ కోర్టుకు తెలిపారు. ఇక కేటీఆర్ విచారణను ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఇందుకు హైకోర్టు నిరాకరించింది. సీసీటీవీ పర్యవేక్షణలో కేటీఆర్‌ను విచారించాలని కోర్టు ఆదేశించింది.

## ప్రజలపై భారం పడుతుందనే బీర్ల ధర పెంచలేదు

**33శాతం పెంచమని యుబిఎల్ కోరుతోంది**
**అదే జరిగితే రాష్ట్రంలో**
**ఒక్కో బీరు ధర రూ.250దాటుతుంది**
**రేట్ల పెంపుపై రిటైర్డ్ జడ్జితో కమిటీ వేశాం**
**నివేదిక రాగానే ధరలపైనిర్ణయం**
**ఏకపక్షంగా వ్యవహరిస్తున్న బెవరేజేస్‌కంపెనీ**
**రాష్ట్రంలో 14లక్షల బీర్ల కేసుల స్టాక్‌ఉంది**
**మీడియా సమావేశంలో మంత్రి జూపల్లి**



హైదరాబాద్:మద్యం ధరలు పెంచనందుకు బీర్ల ఉత్పత్తిని నిలిపివేస్తామని యునైటెడ్ బ్రేవరీస్ లిమిటెడ్ (యూబిఎల్) సంస్థ ప్రకటించిందని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. బు ధవారం సాయంత్రంసచివాలయం వద్ద మీడి యా పాయింట్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 33 శాతం ధర లు పెంచమని యూబిఎల్ కంపెనీ అడుగుతుందని అలా పెంచితే ప్రస్తుతం రూ. 150లు ఉన్న బీరు ధర 250లు అవుతుందని మంత్రి తెలిపారు. బేవరేజ్ సంస్థ అడిగినట్లు రేట్లు పెం చితే ప్రజలపై భారం పడుతుందన్నారు. రేట్లు పెంపు కోసం రిటైర్డ్ జడ్జితో కమిటీ వేశామని మంత్రి తెలిపారు. కమిటీ నివేదిక వచ్చాక రేట్ల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు.
బేవరేజ్ సంస్థ గుత్తాధిపత్యంగా ప్రవర్తిస్తుందని ఆయన ఆరోపించారు. ఆ సంస్థకు బకాయిలు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ఆ సంస్థ నష్టాల్లో ఉందని చెబుతోందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖలో రూ.2,500 కోట్లు గత ప్రభుత్వం బకాయిలు పెట్టిందన్నారు. గత ప్రభుత్వం పెట్టిన బాకీలు కొన్ని ఉన్నాయని, ఇప్పటికే రూ.11 వందల కోట్లు బకాయిలను ఆ సంస్థకు చెల్లించామని, ఇంకా రూ.658.95 కోట్లు పెండింగ్ బకాయిలను చెల్లించాల్సి ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 14 లక్షల బీర్ల కేసుల స్టాక్ ఉందని, ఇతర రాష్ట్రాలతో పోల్చితే కొంత తక్కువగానే ఉందని ఆయన తెలిపారు. కర్ణాటకలో బీర్ల రేటు రూ. 190లు, ఎపిలో రూ.180లుంటే తెలంగాణలో మాత్రం రూ. 150లు మాత్రమే బీరు రేటు ఉందని, ఒత్తిళ్లకు తమ ప్రభుత్వం లొంగదని, తాము వచ్చాక ఒక్క పైసా కూడా ట్యాక్స్ పెంచలేదని మంత్రి జూపల్లి తెలిపారు.

# అభివృద్ధి లక్ష్యాలకు అండగా ఉంటా

(మొదటి పేజి తరువాయి)

ఐటీ, టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కేంద్రం కానుంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయి. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మా లక్ష్యం. దేశంలో 2 గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. దానిలో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని భరోసా ఇచ్చారు.'నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేశాం. కేవలం 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వేస్టేషన్లు ఆధునికీకరణ చేపట్టాం' అని ప్రధాని మోడీ వివరించారు. మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ఈ క్రమంలో నేడు విశాఖపట్నంలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మాట్లాడిన ప్రధాని తన అభిమానాన్ని చూపించే అవకాశం ఇప్పుడు వచ్చిందని పేర్కొన్నారు. తెలుగులో ప్రసంగం మొదలు పెట్టిన ప్రధాని మోదీ.. ఆంధ్ర ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళ్ల తర్వాత ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. చంద్రబాబు స్పీచ్‌తో సిక్సర్ కొట్టారని పేర్కొన్నారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మోదీ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో చంద్రబాబు లక్ష్యాలకు మేం ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధాని అన్నారు. ఏపీ ప్రజల ఆశలు, ఆశయాలకు మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఏపీకి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నామని, ఏపీతో భుజం భుజం కలిపి నడుస్తామని మోదీ పేర్కొన్నారు. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని ప్రధాని వెల్లడించారు. దీంతోపాటు ఐటీ, టెక్నాలజీకి ఏపీ ప్రధాన కేంద్రం కానుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు ఏపీ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయని

ప్రధాని మోదీ అన్నారు. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే మా లక్ష్యమని ప్రధాని తెలిపారు. నవయుగ పట్టణీకరణకు ఏపీ సాక్ష్యంగా మారబోతోందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ డిమాండ్ చాలా కాలంగా ఉందని, చిరకాల కోరిక ఈరోజు నెరవేరిందన్నారు. రైల్వే జోన్ రాకతో వ్యవసాయంతోపాటు అనేక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ఏపీ అభివృద్ధి మా విజన్ అని మరోసారి గుర్తు చేశారు ప్రధాని మోదీ. 'దేశంలో రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. అందులో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేశాం. 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి బల్క్ డ్రగ్ పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వేజోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని మోడీ అంతకుముందు విశాఖలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. దీనికి భారీగా జనం హాజరై మోడీకి అభివాదం తెలిపారు. బహిరంగ సభలో ప్రధాన ప్రసంగాన్ని తెలుగులో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అనువాదం చేసి అందించారు.

# కేసులు అసలు సమస్యే కాదు

**ఫార్ములా కేసులో పైసా అవినీతి లేదు**
**న్యాయం కోసం సుప్రీంలో నేను కొట్లాడుతా**
**రైతు, ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు కొట్లాడాలి**
**బిఆర్ఎస్ డైరీ ఆవిష్కరణలో కెటిఆర్ పిలుపు**



హైదరాబాద్‌జనవరి 8,(జర్నలిస్ట్ వార్త):
కేసులు అసలు సమస్యే కాదు. రైతు భరోసా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరంగా చెప్పాలి. ఈ కేసుపై నేను పోరాడతాను. భారాస నేతలు కేసు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను తప్పు చేయలేదు.. ఎవరికీ భయపడను' అని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో భారాస డైరీని ఆ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, నేతలు హాజరయ్యారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. ఫార్ములా ఈరేసు కేసు గురించి నేను చూసుకుంటాను. ఏసీబీ కేసు పెద్ద విషయం కాదు. నా కేసుల గురించి ఆందోళన, ఇబ్బంది లేదు' అని అన్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. ఈ రేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రైతు, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. 2025లో బీఆర్ఎస్‌కు కొత్త కమిటీలు పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు నియమిస్తామన్నారు. ఈఏడాది పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని తెలిపారు. జిల్లాల్లోనే పార్టీ క్యాడర్‌కు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతన్నకు జరుగుతోన్న మోసాన్ని ప్రజలకు వివరించాలని.. మెత్తంగా 30 శాతం రుణమాఫీ మాత్రమే జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ'2001లో కేసీఆర్ పార్టీ పెట్టిన నాడు ఉన్న ఇబ్బందులతో పోల్చితే ఇప్పుడు ఉన్నవి పెద్దవి కాదు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ బిడ్డగా, ఆయన తయారు చేసిన సైనికుడిగా నేను ఎంతో ధైర్యంగా ఉంటా. తెలంగాణలో 90 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తున్నట్లు దిల్లీ కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. ఆనాడు డైరీ ఆవిష్కరణలు ఉద్యమ కేంద్రాలుగా ఉండేవని... నేటి డైరీ ఆవిష్కరణ తిరిగి బీఆర్ఎస్‌ను అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి సంవత్సర కాలంగా చేసింది ఎగవేతలు, కేసులే అని వ్యాఖ్యలు చేశారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. డైవర్షన్‌లు తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏమిలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా వేస్తారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్‌లు పెంచిందన్నారు.

ఎవరు ప్రశ్నిస్తే వాళ్ళ మీద కేసులు పెట్టి అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి భూములకు ఆరులైన్ల రోడ్లు వేసుకుంటున్నారని.. అప్పులపై అసెంబ్లీలోనే ప్రభుత్వం నోరు మూయించామన్నారు. లగచర్ల రైతులకు అండగా కేటీఆర్ నిలబడ్డారని.. కేటీఆర్ ఉద్యమకారుడు, కార్యకర్తే అని తెలిపారు. ఆయనకు ఆపద వస్తే పార్టీ అంతా అండగా ఉండాలని కోరారు. కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. దృష్టి మళ్లింపు తప్ప ప్రజలకు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కసారి రైతు భరోసా ఇచ్చి మళ్లీ ఎగ్గొడతారు. దిల్లీకి కమీషన్లు పంపేందుకు డబ్బులు ఉన్నాయి కానీ... పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటున్నారు. ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారని హరీశ్‌రావు అన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్లన్న జాతరకు వస్తారా?

## - ఐనవోలు జాతర ఆహ్వాన పత్రిక అందజేసిన మంత్రి కొండా సురేఖ





హైదరాబాద్/జనవరి 8,(జర్నలిస్ట్ వార్త):
హైదరాబాద్ జూబ్లీహిల్ లోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసం వద్ద ఐనవోలు మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాలు-2025 పురస్కరించుకొని (ఈ నెల 11 నుండి 18 వరకు) జరిగే ఉత్సవాల సందర్భంగా అటవీ దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి వేదమంత్రాల నడుమ ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆహ్వానించిన వారిలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఉన్నారు.

**ముఖ్యమంత్రి మల్లన్న దేవాలయానికి రానున్నారా?**

గతంలో 10 సంవత్సరాల పాటు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. ఇదే దేవాలయానికి చెందిన ఈవో నాగేశ్వర్ రావు, అర్చకులతో పాటు ఆయన సర్వీసులో భాగంగా ఏడు సంవత్సరాలుగా ఆహ్వాన పత్రికను అందిస్తూనే ఉన్నారు. అనేక రకాలుగా ముఖ్యమంత్రిని ఆహ్వానించే ప్రయత్నం చేస్తూనే వచ్చారు. ఒక్కసారైనా మాజీ ముఖ్యమంత్రి దేవాలయానికి వస్తారేమోనని ఎదురుచూసిన సందర్భాలు ఉన్నాయి. వారి అధికార సమయం ముగిసిన తర్వాత ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధికారం రాకముందు మల్లన్న స్వామిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ఈసారి జాతరకు హాజరై మల్లన్న స్వామిని దర్శించుకోనున్నారా? లేదా అన్న విషయం చర్చనీయాంశంగా మారింది. వారి వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మనీ శేఖర్ రావు, కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ చోటు, జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కర్ర హరీష్ రెడ్డి, బొమ్మినేని రాకేష్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, కత్తి సుధీర్ గౌడ్, ఉత్సవ ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ ఈవో నాగేశ్వర్ రావు, పండితులు తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రాల వద్ద తోపులాట..

# ఆరుగురు మృతి



తిరుమలజనవరి 8,(జర్నలిస్ట్ వార్త):
తిరుమలలో ఈ నెల 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ దర్శనాల కోసం తిరుపతి, తిరుమలలో రేపటి నుంచి టోకెన్ల జారీకి టీటీడీ ఏర్పాట్లు చేసింది. అయితే, భక్తులు ముందుగానే టోకెన్ జారీ కేంద్రాల వద్దకు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో, తిరుపతిలోని శ్రీనివాసం, బైరాగిపట్టెడ, సత్యనారాయణపురం వద్ద ఉన్న టోకెన్ జారీ కేంద్రాల వద్ద భక్తుల మధ్య భారీగా తోపులాట చోటుచేసుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు సొమ్మసిల్లి పడిపోవడంతో వారిని తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. వారిలో చికిత్స పొందుతూ ఆరుగురు మృతి చెందారు. వారిలో ఐదుగురు మహిళలు ఉన్నట్టు గుర్తించారు. ఈ ఘటనపై స్పందించిన అధికారులు ఘటన స్థలాలకు చేరుకుని పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రాల వద్దకు అదనపు పోలీసు బలగాలను తరలించారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్సలు

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన

న్యూఢిల్లీ,జనవరి 8,(జర్నలిస్ట్ వార్త): కేంద్ర రోడ్డు రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు ప్రత్యేక పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చులో గరిష్ఠంగా రూ.1.50 లక్షలు ఈ పథకం ద్వారా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అయితే ఇది మొదటి ఏడు రోజుల చికిత్సకు అయ్యే బిల్లుకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రమాద ఘటన జరిగిన 24 గంటల్లోగా పోలీసులకు సమాచారాన్ని అందిస్తేనే ఈ స్కీం ద్వారా నగదు రహిత చికిత్సను పొందొచ్చని గడ్కరీ స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పారు. 2025 మార్చి నాటికి దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను అందిస్తామని గడ్కరీ తెలిపారు. పలు రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో కేంద్ర మంత్రి గడ్కరీ మంగళవారం సమావేశమయ్యారు. సమావేశం అనంతరం ఢిల్లీలోని భారత్ మండపంలో మీడియాతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలకే తమ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. 2024లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 1.8 లక్షల మంది చనిపోయారని.. అందులో 30 వేల మంది హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లే మరణించినట్లు తెలిపారు. మృతుల్లో 66 శాతం మంది 18 నుంచి 34 ఏండ్ల మధ్య వయస్సుగల వారే ఉండటం బాధాకర విషయమన్నారు. ఇక స్కూళు ., కాలేజీల్లో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల తప్పుల వల్ల 10,000 మంది పిల్లలు చనిపోయారని గడ్కరీ వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులు వాహనాలు నడపడం వల్ల మూడు వేల మంది మరణించినట్లు తెలిపారు.

## గ్రూప్-3 ప్రిలిమనరీ కీ విడుదల

హైదరాబాద్,జనవరి 08 జర్నలిస్ట్ జర్నీ న్యూస్: : రాష్ట్రంలో 1,365 ఉద్యోగ ఖాళీలకు నిర్వహించిన గ్రూప్ -3 పరీక్ష ప్రిలిమినరీ కీని టీజీపీఎస్సీ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం మూడు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 5.36లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. గ్రూప్ 3 ప్రిలిమినరీ కీపై జనవరి 12 సాయంత్రం 5గంటల వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. ఇంగ్లిష్‌లోనే అభ్యంతరాలను తెలపాలని, అభ్యర్థులు లేవనెత్తిన అంశాలకు సంబంధించిన ఆధారాల కాపీలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయాలని సూచించారు. ఈ-మెయిల్, వ్యక్తిగతంగా వెళ్లి సమర్పించడాన్ని ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టంచేశారు. ఇదిలావుంటే మే 1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. మార్చి 31లోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొంది. ఖాళీల ప్రకారం నోటిఫికేషన్ల జారీపై ఏప్రిల్‌లో కసరత్తు చేస్తామని తెలిపింది. కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి 6-8 నెలల్లో భర్తీ పక్రియను పూర్తి చేస్తామని కమిషన్ ప్రకటించింది. గురువారం గ్రూప్-3 'కీ' విడుదల చేయనుంది. రెండ్రోజుల్లో గ్రూప్-2 'కీ' విడుదల చేయనున్నట్టు టీజీపీఎస్సీ తెలిపింది. షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పనిచేస్తున్నామని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఈనెల 11, 12 తేదీల్లో బెంగళూరులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సదస్సు ఉంటుందని, ఉద్యోగ పరీక్షల విధానాలపై సదస్సులో చర్చించనున్నట్టు చెప్పారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**- ఎమ్మెల్యే యశస్వి ని రెడ్డి,ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి**





రాయపర్తి/జనవరి 8(జర్నలిస్ట్ వార్త): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమా%శీ%డ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.బుధవారం పాలకుర్తి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల ముఖ్య నాయకులు,వివిధ గ్రామపార్టీ అధ్యక్షులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు.ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని అన్నారు,పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తల ప్రోత్సహించాలని,పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలనీ తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## - స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి - త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హనుమకొండ/జనవరి 8,(జర్నలిస్ట్ వార్త):
స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి,1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజా భవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకు అందివస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న, కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి, వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లలో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెటడ్ కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుంది. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 వేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి, విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు.





దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా, ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

### భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం

గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది, భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టలతో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి. వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని, ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పీఎం కుసుం పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని, దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడంమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్, జిల్లా కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 22వ తేదీ వరకు జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహిస్తాం: కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ జిల్లాకు కేటాయించిన 150 ఎకరాలలో ఇప్పటివరకు 75 ఎకరాలు గుర్తించి, సంయుక్త తనిఖీ చేయడం జరిగిందని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తెలిపారు. దీనికి సంబంధించి ఎస్.హెచ్.జిలను గుర్తించామని, మిగిలిన 75 ఎకరాలు ఈనెల 22వ, తేదీలోపు జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, జిల్లా ఫారెస్ట్ అధికారి లావణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎస్పీ ఎన్పీడీసీఎల్ వెంకటరమణ, డిఆర్డిఓ ఎం శ్రీను ఇతరాత్ర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత

### - హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య







హనుమకొండ/జనవరి 8,(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. బుధవారం హనుమకొండ ప్రభుత్వ బాలిక ఉన్నత లష్కర్ బజార్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక సదుపాయాలను ఆమె పరిశీలించారు. కిచెన్ షెడ్, త్రాగునీరు, టాయిలెట్స్ పరిశుభ్రతను ఆమె స్వయంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన వసతి, సరిపడ భోజనం అందించడం జరుగుతుందా? పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమను అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాల కల్పనపై కలెక్టర్ విద్యార్థులతో స్వయంగా మాట్లాడి తెలుసుకున్నారు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, క్లాస్ రూమ్‌లను పరిశీలించి, సిలబస్ ప్రకారంగా పాఠాలను పూర్తి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులు ప్రణాళికతో కూడిన విద్యను అభ్యసించేందుకు విద్యార్థులకు తగు సూచనల చేయాలని ఆమె తెలిపారు. ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించాలంటే ఉపాధ్యాయుల కృషి ఎంత్కెనా అవసరమని ఆమె తెలిపారు.



అనంతరం పాఠశాలలో ప్రాంగణం ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎన్పీడీసీఎల్ సూపర్డెంట్ ఇంజనీర్ వెంకటరమణతో కలిసి స్థల పరిశీలన చేశారు. వారి వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, మండల విద్యాశాఖ అధికారి నెహ్రు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్ర పటానికి పాలాభిషేకం



బోథ్ /జనవరి08(జర్నలిస్ట్ వార్త): బజార్ హత్నూర్ మండలంలోని గంగాపూర్ గ్రామలకి ఆరు (02) హైమాస్ లైట్లు మంజూరు చేసి గ్రామంలో లైట్లు ఏర్పాటు చేసినందుకు బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి గ్రామస్థులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో అనిల్ అన్న యువ సైన్యం సభ్యులు గ్రామ మహిళలు ఉన్నారు.



# మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకపోతే చర్యలు

### - ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలి

### - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్/జనవరి 8,(జర్నలిస్ట్ వార్త): మధ్యాహ్న భోజన విషయంలో నాణ్యత లేకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా హెచ్చరించారు. బుధవారం వరంగల్ రంగశాయిపేట ఉన్నత ప్రాథమిక పాఠశాలలను అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. పాఠశాల గదులను, మధ్యాహ్న భోజనం



షెడ్డును, మరుగుదొడ్లు ఉన్న ప్రాంతంలో నిల్వ ఉన్న మురుగు నీటిని పరిశీలించి అక్కడి అపరిశు భ్రతపై ప్రధానోపాధ్యాయులు శారదాబాయిని మందలించారు. పాఠశాల పరిసరాలలో ఉండవలసిన పిల్లలు రోడ్లపై ఎందుకు కనిపిస్తున్నారని ఉపాధ్యాయులని ప్రశ్నించారు. పాఠశాల గేటును సమయానుసారం తెరువాలన్నారు. అనంతరం కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించి బాక్స్ యొక్క తాళం డిఈఓ కంట్రోల్ లో ఉండవలసిందిగా సూచించారు. పిల్లలకు వారు తినే భోజనాలు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అందిస్తున్నారా? లేదా అని పిల్లలను అడిగి నిర్ధారించుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం అంగన్వాడిలోని రికార్డులు పరిశీలించి, పిల్లల వయసుకు తగిన వెయిట్ ఉండాలని అంగన్వాడి ఆయాను ఆదేశించారు. అనంతరం డిగ్రీ, జూనియర్ కళాశాల సందర్శించి పరిసర ప్రాంతాల్లో చెట్ల పొదల్లు లేకుండా శుభ్రంగా ఉండేలా చూడాలని కళాశాల ప్రిన్సిపాల్, హయ్యర్ ఎడ్యుకేషన్ నోడల్ అధికారి నవీన్ ను ఆదేశించారు. కళాశాల, డిగ్రీ కళాశాల, స్కూలుయాజమాన్యం, టిజిఈడబ్ల్యుఐడీ ఈఈ జనార్దన్ రెడ్డి, డిఇ రాజేందర్, ఏఈ అజీజ్ ఖాన్ తదితరులు ఉన్నారు.

# సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి

### - ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ నెల ప్రసవాలు కనీసం రెండు శాతం ఎక్కువయ్యేలా చూడాలి

### - హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

హనుమకొండ/జనవరి 8,(జర్నలిస్ట్ వార్త): జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులతో బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిని పీహెచ్సీల వారిగా సమీక్షించారు. ఎవరైతే తమ యొక్క లక్ష్యాన్ని పూర్తిగా అందుకోలేదో వారు మార్చి వరకు వరకు 100 శాతం లక్ష్యాన్ని సాధించాలన్నారు. ముఖ్యంగా ప్రతి పీహెచ్సీలో నెలకు ఒక సాధారణ ప్రసవం జరిగేలా చర్యలు తీసుకోవాలని, 24/7 ఆరోగ్య కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేయాలని సాధారణ ప్రసవాలు రెగ్యులర్ గా నిర్వహించాలన్నారు. ఈ నెల ప్రభుత్వ ఆసుపత్రిలలో జరుగుతున్న ప్రసవాలను 2 శాతం అదనంగా జరిగేలా కృషి చేయాలన్నారు. సి సెక్షన్ ప్రసవాలను తగ్గించాలని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను ప్రోత్సహించేలా, క్షేత్రస్థాయిలో సిబ్బంది అవగాహన కలిగించాలన్నారు. అసంక్రమిత వ్యాధుల రిస్క్రీనింగ్ మార్చి వరకు 100 శాతం పూర్తి చేయాలని, వారికి ఫాలోఅప్ సేవలు కూడా 100 శాతం అందించాలన్నారు. టిబి కేసులను గుర్తించేందుకు పరీక్షలు ఎక్కువగా నిర్వహించాలని, సరియైన చికిత్స అందించాలని, చికిత్స తీసుకుంటున్న



వారికి ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు. ఈ ఔషధీ పోర్టల్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ, పిఏసీలలో మందుల కొరత లేకుండా చూడాలని, గుర్తించినటువంటి ఆసుపత్రులను జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, వైద్యాధికారులు సిబ్బంది తమ పరిధిలోని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ ను రెగ్యులర్ గా సందర్శించాలాన్నారు. పిహెచ్సిలో ఉన్నటువంటి సమస్యలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. చిన్నచిన్న అవసరమైనటువంటి రిపేర్లు, ప్లంబింగ్ ఎలక్ట్రిసిటీ సంబంధించిన కొన్ని సమస్యలను దృష్టికి తీసుకు వెళ్లి డిఎంహెచ్ఓకి సమర్పించాలని దానికి అనుగుణంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.
డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య వైద్యాధికారులుతో మాట్లాడుతూ మొదటి ప్రసవం ఆయన వారందరూ కూడా, రెండవ కాన్పు సంబంధించి స్థానిక పిఎసిలో వైద్యాధికారి సంప్రదించి, పరీక్షించిన అనంతరమే ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి రిఫర్ చేయాలని సూచించారు.
లింగ నిర్ధారణ పరీక్షలు, ఎంటిపి చట్టం నియమానికి వ్యతిరేకంగా అబార్షన్లు నిర్వహించే వారి గురించి ఫిర్యాదు చేయడానికి కలెక్టరేట్లో ఫిర్యాదులు పెట్టే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించిన కంప్లైంట్ బాక్స్, మెయిల్ ఐడిని జిల్లా కలెక్టర్ గారు ఆవిష్కరించారు.అలాగే ప్రత్యేకంగా ఒక మెయిల్ ఐడిని రూపొందించడం జరిగిందన్నారు. (pndtmtpcomplaintsdmhohnk@gmail.com). అలాగే 104,181,1098,100 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు.
ఈ సమీక్షా సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ టి మదన్మోహన్రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కె విజయకుమార్ పిఓడిటిటి డాక్టర్ కే. లలితాదేవి డిటిసిఓ డాక్టర్ హిమబిందు ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇత్యధార అహ్మద్, డాక్టర్ నాగరాజు, డెమో వి. అశోక్ రెడ్డి, గణాంక అధికారి ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన చండ్రుపట్ల యువత



కల్లూరు /జనవరి08(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి సమక్షంలో బుధవారం చంద్రుపట్ల గ్రామానికి చెందిన యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు,మాజీ వార్డు సభ్యులు తిప్పారెడ్డి రామనరసింహారావు,సీనియర్ నాయకులు రాయి నాగేశ్వరరావు, చప్పిడి నరసింహారావు, ఆముదాల శ్రీను ,పరిగడుపు బాబురావు,పాగా బాబురావు, బర్రె భారతి రాజా, లింగనబోయిన నాగేశ్వరరావు, దుగ్గిరాల సీతారాములు, నెల్లూరు జగదీష్, తిప్పారెడ్డి నరేంద్ర , చిత్రాల వెంకటరాజు, గోసు కృష్ణారావు, చిపు శ్రీను, లింగనబోయిన ఆంజనేయులు, శీలం శివ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.పార్టీలో చేరిన వారిలోప్రముఖ ఫిజియోథెరపీ వైద్యులు మాగంటి ప్రభాకర్ ,పరిగడుపు శివ ,మలుగుమటి వెంకటేశ్వర్లు, నాగబత్తిని జయరాజ్, వేము జయకర్ ,జినుగు బాబురావు, వేము విక్రమ్, కోలా బాబు, వేము ప్రభాకర్, చీపు ప్రసాదు, వేము ప్రకాష్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థనికల్లో నూటికి నూరు శాతం విజయాలు సాధించాలని అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



రాయపర్తి/జనవరి 8(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బుధవారంభారతీయ జనతా యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ ఆధ్వర్యంలో నిన్న బీజేపీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడి నిరసనగా బిజెపి నాయకులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. సందర్భంగా భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఒక్కొక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఒక నిప్పుకణంతో సమానం మేము తలుచుకుంటే మీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు,మంత్రులు రోడ్లమీద తిరగకుండా చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను దాడులను దోపిడిని ప్రజల్లోకి తీసుకెళ్తామని,భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ ఆఫీసుల పునాదులు కూడా మిగలవు అని అన్నారు.అధికారం ఉందని అడ్డగోలుగా దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి, బీజేపీ జిల్లా నాయకులు గడ్డం నరేందర్,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్,ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు వాసు,మేరుగు శ్రీను,బీజేవైఎం మండలం కార్యదర్శి జక్కుల సందీప్,బీజేవైఎం నాయకులు చిర్ర నాగరాజు,భాస్కర్ అనిల్,రాకేష్ తదిరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ పట్ల బీజేపీ నేత వ్యాఖ్యలు సరైనవి కావు -సామ రూపేష్ రెడ్డి




బోథ్ /జనవరి08(జర్నలిస్ట్ వార్త): ఏఐసీసీ అగ్రనేత ఎంపీ ప్రియాంక గాంధీ పై బీజేపీ నేత రమేష్ బిదూడి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఆదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళలను గౌరవించే స్థానంలో ఉండి కూడా బిజెపిలోని కీలక నేత అయినటువంటి బిదూది రమేష్ ప్రియాంక గాంధీ పట్ల అవమానపరిచేలా,మహిళలు అంటే గౌరవం లేకుండా ఆమె శరీరంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు.మహిళలను ఇలాంటి వారు హేళన చేయడం వల్ల సమాజంలో అణచివేతకు గురవుతున్నారని వారిపై ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా తమ నేత ప్రియాంక గాంధీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగక్షమాపణలు చెప్పాలని బిజెపి నుంచి బిధుడిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## నేడే కృష్ణమూర్తి విగ్రహం నిర్మాణం శంకుస్థాపన



తల్లాడ/జనవరి08(జర్నలిస్ట్ వార్త): బిల్లుపాడు గ్రామ ప్రజల కోరిక మేరకు జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహం.నిర్మాణం శంకుస్థాపన, కార్యక్రమం చేయనున్నట్లు తెలిపారు.

ఈ విగ్రహ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు , సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గురువారం ఉదయం 10:30 గంటలకు ముఖ్య అతిథులుగా హాజరైతరన్నారు .ఈ కార్యక్రమం లో బిల్లుపాడు గ్రామం ప్రజలు జక్కంపూడి కృష్ణమూర్తి యూత్ మెంబర్స్ జక్కంపూడి అభిమానులు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్. యం. పి.వి వైరస్ తో జాగ్రత్త

## -డాక్టర్ నవ్యకాంత్



కల్లూరు /జనవరి08(జర్నలిస్ట్ వార్త):
హెచ్ యంపివి వైరస్ తో జాగ్రత్త గా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య వైద్యా ఆధికారి డాక్టర్ నవ్యకాంత్ అన్నారు. చైనా నుండి హెచ్ఎంపీవీ (హ్యూమన్ మెటాన్యుమో వైరస్) మహమ్మారి గురించి పలు ఎలక్ట్రానిక్, ముద్రిత మీడియా వేదికలలో వార్తలు వస్తున్నాయి. 2025, జనవరి 3న కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ (యం ఓ హెచ్, యఫ్ డబ్ల్యూ ) డి.జి. హెచ్.యస్, యన్ సి డి సి డైరెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్ఎంపీవీ గురించి పేర్కొన్నారు. ఇది శీతాకాలంలో సాధారణ జ్వరం,దగ్గు మరియు జలుబు వంటి లక్షణాలను కలిగించే సాధారణ శ్వాస సంబంధిత వైరస్.

ఈ వైరస్ ముందుగా ఊపిరితిత్తులు, శ్వాసనాళాలను లక్ష్యంగా చేసుకుంటుంది. ఈ ఇన్ఫెక్షన్ శ్వాసకోశ వ్యవస్థ యొక్క కణాలను దెబ్బతీస్తుంది. ఇది శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని కలిగించడంతోపాటు, దగ్గు, జ్వరం ,ఆయాసం,నీరసం అనేక ఇతర సమస్యలను కలిగిస్తుందన్నారు. ఈ ఇన్ఫెక్షన్ బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారిలో, చిన్న పిల్లలు, వృద్ధులలో వేగంగా వ్యాపించి తీవ్రమైన శ్వాసకోశ వ్యాధికి కారణమవుతుంధన్నారు.

ప్రస్తుతం, తెలంగాణలో హెచ్ఎంపీవీ (హ్యూమన్ మెటాన్యుమో వైరస్) కేసులు నమోదు కాలేధన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో భాగంగా, ఆరోగ్య శాఖ కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోందతెటీలిపారు.

**చేయవలసినవి:**

దగ్గు లేదా తుమ్ము సమయంలో మీ నోరు ముక్కును రుమాలు లేదా టిష్యూ పేపర్‌తో కప్పుకోవాలి.
సబ్బు, నీరు లేదా ఆల్కహాల్-ఆధారిత శానిటైజర్‌తో తరచుగా చేతులను శుభ్రం చేయండి.
గుంపులతో కూడిన ప్రదేశాలను నివారించండి ఫ్లూ ప్రభావిత వ్యక్తుల నుండి ఒక చేతి దూరం దూరంగా ఉండాలి. జ్వరం, దగ్గు లేదా తుమ్ము ఉంటే ప్రజా ప్రదేశాలకు దూరంగా ఉండండి. ఎక్కువగా నీరు త్రాగండి మరియు పోషకాహార ఆహారం తీసుకోవాలి, వ్యాధి వ్యాప్తి తగ్గించడానికి బాగా గాలి చొరబడే ప్రదేశాల్లో ఉండటం మంచిది. మీరు అనారోగ్యంగా ఉంటే ఇంటిలోనే ఉండండి, ఇతరులతో కలవడం తగ్గించండి.సరిగా నిద్రపోవడం అవసరం.

**చేయకూడని పనులు:**

చేతులు కలపడం.టిష్యూ పేపర్, రుమాలను పునర్వినియోగించడం.అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సమీప సంబంధం కలిగి ఉండడం.కళ్ళు, ముక్కు, నోరు వంటి భాగాలను తరచుగా తాకడం.ప్రజా ప్రదేశాల్లో ఉమ్మడం.వైద్యుని సలహా లేకుండా స్వచ్ఛందంగా మందులు వాడడం. హ్యూమన్ మెటాప్న్యూమో వైరస్ (హెచ్ యం పి వి ) నివేదికలపై ఆందోళన అవసరం లేదన్నారు.రాష్ట్ర ఆరోగ్య శాఖ చైనా నుండి ఉన్న సమాచారం పర్యవేక్షిస్తోందని తెలిపారు.

## నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయండి




బోథ్/ జనవరి08(జర్నలిస్ట్ వార్త):నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయ్యాలని ఉమ్మడి బోథ్ మండలంలోని పార్డీ-బి గ్రామపంచాయతీ లోని ఆదివాసీ గ్రామాలైన టివిటి పల్లె, పరుపులపల్లె గ్రామాలను ఒక గ్రామ పంచాయతీగా, పార్డీ-కె గ్రామపంచాయతీలోని మామిడి గూడా, గొల్లాపూర్ గ్రామాలను ఒక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్న ఆధ్వర్యంలో ఆదివాసీలు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత లను కలసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మాట్లాడుతూ అభివృద్ధికి దూరంగా ఉంటున్న ఆదివాసి గుడేలలో కనీస మౌలిక వసతులు కల్పించడానికి, ఆచార వ్యవహారాలు సాంస్కృతిని కాపాడటానికి, పారిశుద్ధ్యం, పాలనలో భాగస్వామ్యం కొరకు మరో 200 నూతన గ్రామపంచాయతీలు ఏర్పడనున్న నేపథ్యంలో నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన కలెక్టర్ డిపిఓ, ఎంపీడీవోలకు నూతన గ్రామ పంచాయతీల ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేస్త్రం లాలు రామ్, దత్తు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

## రూ.1.89 కోట్ల గంజాయి కాల్చివేత



తల్లాడ /జనవరి08(జర్నలిస్ట్ వార్త): ఖమ్మం జి ల్లాలోని మూడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో 71 కేసుల్లో పట్టుబ డిన 757 కేజీల గంజాయిని బుధవారం కాల్చివేశారు.కాల్చివేసిన గంజాయి విలువ రూ.1.89 కోట్లు ఉంటుందాని అంచనావేశారు. ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి అదేశాల మేరకు ఖమ్మం 2, వైరా, సింగరేణి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు నాగేందార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డిలతోపాటు అసిస్టేంట్ కమిషనర్ జి . గణేష్‌లు ఈ కాల్చివేత కార్యకర్రమంలో పాల్గోన్నారు.ఈ గంజాయిని ఖమ్మం జి ల్లా గోపాల్ పేట గ్రామం, తల్లాడ మండలంలోని ఉన్న ఏ డబ్ల్యు ఎం కన్సటింగ్ లిమిటేడ్‌లో కాల్చివేశారు.

# మల్లన్నా ఏంటీ చిల్లర రాజకీయాలు?

- కాకతీయులకళా తోరణం మూసివేత
- వాస్తు బాగాలేదని బదిలిస్తున్న నిర్వాహకులు
- చరిత్రకారుల కంటే జ్ఞాన సంపన్నులా?
- మల్లన్న దేవాలయమే కాకతీయుల నిదర్శనం
- ఆదాయం వస్తుంది కాబట్టి మల్లన్న ఆలయానికి వాస్తుతో పనిలేదు
- ఆదాయం రావడం లేదు కాబట్టి కాకతీయ కళా తోరణం మూసివేశారా?
- చరిత్రను గౌరవించక పోయిన పర్వాలేదు అవమానించడం సరికాదు





**ఐనవోలు/జనవరి 8,(జర్నలిస్ట్ వార్త):**
ఐనవోలు మల్లన్న దేవాలయ ప్రాంగణంలో నిర్వాహకులు చిల్లర రాజకీయాలు ప్రదర్శిస్తున్నారని ఆలయ పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. దక్షిణ ద్వారం వైపు ఉన్న కాకతీయుల కళా తోరణాన్ని ఆలయ నిర్వాహకులు మూసివేశారు. ఈ కారణం వల్ల ఆ ద్వారాన్ని మూసివేసారని ప్రశ్నించగా వాస్తు కారణంగా మూసివేసినట్లు నిర్వాహకులు బదులిస్తున్నారు. రాజ్య ప్రజలు నీటి సౌకర్యం లేక సరైన పంటలు పండించడం లేదని, ప్రజల సుఖ సౌకర్యాల కోసం అనేక ప్రణాళికలు రూపొందించి, వారి ఆధీనంలో ఉన్న రాజ్యాలను సురక్షితంగా పరిరక్షించుకున్న పరిపాలకులు కాకతీయులని చరిత్ర చెబుతోంది. వ్యవసాయం చేయడానికి అణువుగా చెరువుల పూడికతీత ప్రారంభించి సురక్షితమైన పంటలు వేయడానికి చెరువుల నిర్మాణం చేపట్టిన చరిత్ర కాకతీయులకే వర్తిస్తుంది. యావత్ భారతదేశం మొత్తం గర్వించే చరిత్ర కాకతీయుల చరిత్రగా ప్రచారంలో ఉంది. అలాంటి జ్ఞాన సంపన్నులు నిర్మించిన కళాతోరణానికి వాస్తు సరిగా లేక మూసివేసినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందని స్థానికులు భావిస్తున్నారు. కోట్ల రూపాయల ఆదాయం తీసుకు వస్తున్న కారణంగా మల్లన్న దేవాలయాన్ని మూసి వేయడం లేదు. ఆదాయం తీసుకువచ్చే అవకాశం లేదు కాబట్టి కాకతీయ కళా తోరణం పై దేవాలయ నిర్వాహకులు రాజకీయం ప్రదర్శిస్తున్నారన్న ప్రచారం దేవాలయ సమీపంలో ప్రచారం జరుగుతుంది.దక్షిణ ద్వారం వైపు కొంతమంది గ్రామానికి చెందినవారు జీవనోపాధి కోసం కిరాణం షాపులు ఏర్పరచుకున్నారు.



ఆలయ ప్రాంగణంలో టెండర్ల ద్వారా ఏర్పాటు చేసుకున్న షాపులకు గిరాకి తగ్గుతుందేమో అన్న కారణంగా దక్షిణ ద్వారాన్ని మూసివేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అంటే తప్ప వాస్తు సరిగా లేదని డొంక తిరుగు ముచ్చట చెప్పడం హాస్య పదమని చెబుతున్నారు. ఇప్పటివరకు కాకతీయులు నిర్మించిన ప్రతి నిర్మాణాన్ని భారతదేశం పరిపాలించిన ప్రభుత్వాలు మొత్తం వాటిని గౌరవించాయి. పరిపాలించిన ప్రభుత్వాల కంటే, 11 వందల సంవత్సరాలకు క్రితం నిర్మాణాలు చేపట్టిన కాకతీయుల కంటే ఆలయ నిర్వాహకులే జ్ఞాన సంపన్నులా? ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకుని, చరిత్రను గుర్తుచేసే అటువంటి ద్వారాన్ని ఓపెన్ చేసి, భక్తుల రాకపోకలకు సహకరించే విధంగా ప్రవర్తిస్తే బాగుంటుందని గ్రామస్తులు సూచిస్తున్నారు. వందల సంవత్సరాలుగా చెక్కుచెదరని చరిత్ర రాసుకున్న కాకతీయుల వైభవాన్ని గౌరవించకపోయినా పర్వాలేదు కానీ ఇలాంటి ప్రయత్నాలు చేస్తూ అవమానించడం ఏమాత్రం సరి కాదని పలువురు విమర్శిస్తున్నారు.

# యువత మత్తుకు బానిస కావొద్దు

## - వరంగల్ ఎంపీ కడియం, ఎమ్మెల్యే రేవూరి

## - నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన సదస్సు









వరంగల్/జనవరి 8,(జర్నలిస్ట్ వార్త):
భారతదేశ భవిష్యత్తు యువత పైన ఉందని యువత మాదకద్రవ్యాలు, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపన కృషి చేయాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సంయుక్తంగా పిలుపునిచ్చారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ (ఎన్.ఐ.ఎస్.డి) సౌజన్యంతో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్.ఐ.ఎం.బి.ఏ) కార్యక్రమంలో భాగంగా బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో మాదకద్రవ్యాల నియంత్రణపై ఈస్ట్ బ్లాక్ సెమినార్ హాల్లో అవగాహన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులచే జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ భారతదేశంలో డ్రగ్ దుర్వినియోగం ఒక పెరుగుతున్న సమస్యగా మారిందనీ, ఇది వ్యక్తులకే కాకుండా కుటుంబాలు, సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుందనీ, యువత ముఖ్యంగా డ్రగ్స్ వాడటం వలన తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కుంటూ, మానసిక స్థిరత్వం కోల్పోవడమే కాకుండా, నేరాల పెరుగుదలకు కూడా కారణమవుతున్నారని చెప్పారు. వీటికి దూరంగా ఉన్నప్పుడే మంచి పౌరులుగా ఎదుగుతారని పిలుపునిచ్చారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా గంజాయి మత్తులో పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని, ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని, మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్స్ రవీందర్ మరియు సురేష్ లు మాట్లాడుతూ యువతకి మాదక ద్రవ్యాలకి బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు. పిపిటి ప్రెజెంటేషన్ తో యువతకి మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత, విద్యార్థుల జీవితంలో ఏ లాంటి అనర్థాలు జరుగుతాయో వివరించారు. జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు లేని భారత్ గా మార్చాలని చెప్పారు. యాంటీ నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ డియస్పి సైదులు మాట్లాడుతూ తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్, హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెలియజేయాలని యువత ను కోరారు. గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రిసోర్స్ పర్సన్స్ గా నార్కోటిస్ డిపార్ట్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రవీందర్, సైక్రియాటిస్ట్ డాక్టర్ భరత్ కుమార్, హెల్పింగ్ హాండ్స్ సొసైటీ ట్రైనర్ పొట్టబత్తుల రజిత లు వివిధ అంశాల పైన పిపిటి ద్వారా యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ సూరనేని శ్రీధర్, వాగ్దేవి కళాశాల ప్లేస్మెంట్ సెల్ డీన్ ఎస్ ఎస్ వి ఎన్ శర్మ, ఎంబీఏ డిపార్ట్మెంట్ హెచ్.ఓ.డి డా. వై భాస్కర్ రావు, ఎంబీఏ డిపార్ట్మెంట్ అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ మురళి, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపెల్లి మధు, జక్కి శ్రీకాంత్, అధ్యాపక బృందం కార్యక్రమం లో పాల్గొన్న యువతతో అధికారులు మత్తు పదార్థాలు వాడమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా దూపకుంట చిరంజీవి కళాబృందం ఆధ్వర్యంలో మత్తు గంజాయిపై పాడిన పాటలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోండి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**




వరంగల్/జనవరి 8,(జర్నలిస్ట్ వార్త): ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ, విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా బుధవారం ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న, కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనున్నందున, గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు **https://tgcet.cgg.gov.in** ద్వారా ఆన్లైన్ లో ఫిబ్రవరి 01వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల, ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ, తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9వ, తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డి లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ, తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మం లోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8వ, తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరులోని సి.ఓ.ఈలో 9వ, తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6వ, తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించాలి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**









వరంగల్/జనవరి 8,(జర్నలిస్ట్ వార్త):
గురుకులంలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు.:బుధవారం వరంగల్ అబ్బనికుంట యాకుబ్ పురలోనీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాల గదులు, పరిసర ప్రాంతాలు, వంటగదులను, విరిగిన కిటికీలను పరిశీలించి అక్కడి అపరిశుభ్రమైన వాతావరణం చూసి అసహనం వ్యక్తం చేశారు. పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు రాంమోహన్ ఆదేశించారు. డైనింగ్ హాలు పరిశీలించి అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి అను నిత్యం పర్యవేక్షించి పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా కిచెన్ గార్డెన్ ప్లాన్ చేసినట్లయితే పౌష్టిక ఆహారాన్ని పిల్లలకు అందించిన వాళ్ళు అవుతామని స్కూల్ యజమానాన్ని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో డ్రైనేజీకి మరమ్మతులు చేయించాలన్నారు. తాళం వేసి ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని మెనూ ప్రకారం అందుతుందా లేదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పదోతరగతి విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై స్ఫూర్తి పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా కిట్లతో పాటు డిక్షనరీస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ పుష్పలత, ట్రైబల్ వెల్ఫేర్ డెవలప్మెంట్ అధికారి సౌజన్య, వైస్ ప్రిన్సిపాల్ మధు, తదితరులు స్కూల్ యాజమాన్యం ఉన్నారు.

# మృతుని కుటుంబాని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు జోగు రామన్న



బోథ్/జనవరి08(జర్నలిస్ట్ వార్త): బోథ్ మండలం కనుగుట్ట గ్రామానికి చెందిన ఆకుల రాజేందర్ మాతృమూర్తి మృతి చెందిన విషయం తెలుసుకున్న జోగు రామన్న బుధవారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట బోథ్ సర్పంచ్ సంఘం మాజీ అధ్యక్షులు బండారి శ్రీధర్ రెడ్డి, డాక్టర్ స్వామి మాజీ వైస్ ఎంపీపీ,సదానందం సోనాల మాజీ సర్పంచ్ , పి యానయ్య మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్,రూపచంద్, ఇఫ్తాకర్ మరియు మండల బిఆర్ఎస్ నాయకులు పరామర్శించడం జరిగింది.

# పల్లెల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

**- నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్**



బోథ్/జనవరి08(జర్నలిస్ట్ వార్త): పల్లెల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. బుధవారం నేరడిగొండ మండలంలోని గాజిలి గ్రామంలో గ్రామస్థుల పిలుపు మేరకు గ్రామంలో పర్యటించి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం తెలంగాణలోని అన్ని పల్లెలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ప్రతి గ్రామాలల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి గ్రామాలను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో పేద ప్రజలకు 5 లక్షల రూపాయలతో త్వరలోనే ఇంటి నిర్మాణాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని త్వరలోనే చేపట్టనున్నట్లు తెలిపారు గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజాసేవ కోసం నిరంతరం పాటుపడతానని ఆడే గజేందర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, గ్రామ పటేల్ లక్ష్మణ్, పూజారి చిక్రం వెంకటి, మెస్రం నాగోరావు సిడం రాజేష్, సిడం రంపత్ చీక్రం జోతి రామ్, మారుతి నాయకులు రమేష్ యాదవ్, యండి సద్దాం, రాజు భ్రమయ్య పాల్గొన్నారు.

# రోడ్ల సమస్యలపై పరిశీలనా



బోథ్/జనవరి08(జర్నలిస్ట్ వార్త):
గత కొన్ని రోజులుగా కద్తాల్ గ్రామస్తులు సర్వీస్ రోడ్డు సమస్యలపై చేపడుతున్న ఆందోళన విషయంలో వారి వినతిని పరిశీలించారు.సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జాతీయ రహదారి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు, టీం లీడర్ ప్రసన్నకుమార్, బిజెపి రాష్ట్ర నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ గౌడ్ తాంసీ మాజీ జెడ్పిటిసి తాటిపల్లి రాజు పి తులసి రామ్, తిరుపతి గంగాధర్ గాదె శంకర్ తదితరులు ఉన్నారు.

# జాతీయ రహదారి ఇరువైపులా ఫ్లైఓవర్



బోథ్/జనవరి08(జర్నలిస్ట్ వార్త ): ఇచ్చోడ మండల కేంద్రానికి నిర్మల్ వైపు ఇటు ఆదిలాబాద్ వైపు వెళ్లే జాతీయ రహదారి ఎక్కువ రద్దీ ఉండడంతో రాకపోకలకు ఇబ్బంది ఉన్న దృష్ట్యా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ జాతీయ రహదారి తెలంగాణ రీజినల్ అధికారి శివకుమార్ నీ అదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న జాతీయ రహదారి పై ఫ్లై ఓవర్ల సమస్యలు సర్వీస్ రోడ్ల సమస్యలు బస్ షెల్టర్లు సెంట్రల్ లైటింగ్ తదితర విషయమై ప్రత్యక్షంగా పరిశీలిస్తూ నిర్మల్ సమీపంలోని కద్తాల్ నుంచి వాంకిడి వద్ద ఫ్లైఓవర్ నేరేడుగొండ వద్ద సర్వీస్ రోడ్ల నిర్మాణం ఇచ్చోడ వద్ద ఇరువైపులా ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణం గాంధీనగర్ వద్ద సర్వీస్ రోడ్లు గుడిహత్నూర్ బస్టాండ్కు ఎదురుగా వద్ద ఫ్లైఓవర్ వాగాపూర్ దగ్గర ఫ్లైఓవర్ నిర్మాణం మావల వద్ద ఫ్లైఓవర్ తోపాటు సర్వీస్ రోడ్ల నిర్మాణానికి పరిశీలించుటకు నేషనల్ హైవే అథారిటీ అధికారులు ఎంపి తో కలిసి పరిశీలించారు ఇచ్చోడ వద్ద త్వరలో ఫ్లైఓవర్ నిర్మాణానికి సర్వీస్ రోడ్ల నిర్మాణానికి పనులు చేపడతామని వారు తెలిపారు.వారితో పీడీ శ్రీనివాసులు, టీం లీడర్ ప్రసన్నకుమార్ ఇంజనీర్లతో పాటు తంసి మాజీ జెడ్పిటిసి తాటిపల్లి రాజు నాయకులు కృష్ణకుమార్ తులసి రామ్ గంగాధర్ గాదె శంకర్ తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారుల ఎంపికలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



వరంగల్/జనవరి 8,(జర్నలిస్ట్ వార్త): ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు అత్యంత పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అధికారులు ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, ఇండ్లులేని వారిని, అత్యంత నిరుపేదలకు గుర్తించి, వార్డ్, గ్రామ సభలో చర్చించి లబ్ధిదారుల ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పెండింగ్ లో ఉన్న వాటిని, గ్రామాల్లో లేని వారిని పిలిపించి వివరాలు సేకరించి సర్వే పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని దూపకుంట, పైడిపల్లి రాయపర్తి, తిమ్మాపూర్ లలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందజేయుటకు గానునియమించిన బృందాలు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, తహశీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.